


**ప్రియుడి భార్యపై పెట్రోల్ పోసి తగలబెట్టిన ప్రియురాలు**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 01 ఫిబ్రవరి , 2026 | పేజీలు : 07

# సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

### సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో జరిగిన సిపిఐ పట్టణ కార్యవర్గం దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ పార్టీకి పట్టున్న వార్డుల్లో పోటీ చేస్తున్నామని ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో కలిసి వచ్చే పార్టీలతో పోటీ చేస్తామన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పోరాడుతుందని చెప్పారు. సిపిఐ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై పాలకులను నిలదీసి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటిల్లో అనేక సమస్యలు పేరుకుపోయాయని ఆ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ దశలవారీగా ప్రజాఉద్యమాలను నిర్వహిస్తుందని గుర్తు చేశారు. పట్టణంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నాయని, ప్రజా సమస్యలపై అవగాహన కలిగి నిరంతరం ఉద్యమాలు చేస్తున్న సిపిఐ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో సిపిఐ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు బూర వెంకటేశ్వర్లు, ఐతరాజు లింగమ్మ వెంకన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మంపాటి రాము, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దోరేపల్లి శంకర్, చామల అశోక్ కుమార్, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, రేగట్టి లింగయ్య, ఎండి పాషా, పెంద్ర కృష్ణ, పొదిలి వెంకటమ్మ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారానికి రావాలని ఎంపి చామలకు వినతి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఈనెల 11న జరగనున్న పురపాలక సంఘం రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా పోచంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తమ 13 వార్డుల కౌన్సిలర్లను ప్రోత్సహించి గెలుపు కోసం తమ వంతు సహకారం అందించాలని 12వ వార్డు చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు భువనగిరి పార్లమెంటరీ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కోరారు. నామినేషన్లు ముగిసిన దరిమిలా శనివారం ఆయన ఎంపీ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రచారంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. తమ రాకతో కౌన్సిలర్ అభ్యర్థులకు ధైర్యంతో పాటు మోరల్ సపోర్టు ప్రజా పాలన పట్ల ప్రజలకు మరింత విశ్వాసం పోచంపల్లి మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామనే ఒక పాజిటివ్ సంకేతం ప్రజల్లోకి బలంగా వెళుతుందని చేనేత కార్మిక పరిశ్రమకు అండగా ఉండేందుకు కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెన్నంటే ఉంటుందనే నమ్మకం కలుగుతుందని ఆయనతో మనవి చేశారు. పోచంపల్లి మున్సిపాలిటీలో ఎన్నికలు పూర్తవ్వగానే తక్షణమే నెరవేర్చాల్సిన హామీలను ఆయన ముందు ఉంచారు. ఈ మేరకు ఎంపీ సానుకూలంగా స్పందించి తప్పకుండా ఎన్నికల ప్రచారంలో పాల్గొని కౌన్సిలర్ అభ్యర్థులు అందరిని గెలిపించుకుంటానని భరోసా ఇచ్చినట్లు తడక వెంకటేశ్వర్లు తెలిపారు.

## వేగంగా పెండింగ్ ఓటర్ జాబితా సవరణ

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న సవరణలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ఐఆర్‌పై సమీక్ష నిర్వహించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో భాగంగా బిఎల్ఓలు తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించాలని, వారి పరిధిలో ఉన్న అన్ని ఇళ్లను సందర్శించి సమగ్ర ఓటరు సమాచారాన్ని పొందుపరచాలన్నారు. ఈ విషయంపై తహశీల్దార్‌లు, బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో ప్రత్యేకించి సమీక్షించాలని చెప్పారు. బిఎల్‌ఓలకు ఎక్కడైనా సహకారం అవసరమైతే సహాయం అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫారం 6ఏ, 7, 8లను పరిష్కారంపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ కె సీతారామారావు, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరింటెండెంట్ సంతోష్, కిరణ్, తహశీల్దార్ కృష్ణయ్య, డిటి వేణు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

### ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఈనెల 12న ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని సివిల్ సప్లై కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోని నరేంద్రమోడి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ గ్రాడ్యూటి బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకాలను ఆపాలని, అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత పథకాన్నిప్రవేశపెట్టాలని, వ్యవసాయ మార్కెట్లో దడవాయి కార్మికుల రిటైర్‌మెంట్ వయసును 65 పెంచాలని, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు నాటి పోరాటంలో సాధించుకున్న 42 రకాల చట్టాలను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతుందన్నారు. వారికి అనూకులంగా కార్మిక చట్టాలు తయారు చేస్తుందని అలాంటి ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం మానుకొకపోతే భవిష్యత్‌లో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామ్మూర్తి, పొనుగోతు గోపి, జక్కుల మల్లయ్య, బాణావతి సైదులు, పండగ వెంకన్న, చక్రాల వెంకన్న, బాణావతి బాలాజీ, శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు.




## రాజేష్ మృతికి కారణమైన శాఖలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**ప్రజాపక్షం/చింతలపాలెం :** కర్ల రాజేష్ మృతికి కారణమైన పోలీసు శాఖ సంబంధిత శాఖలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో నిర్వహించిన మాదిగల మహాసభలో ముఖ్య అతిధిగా ప్రసంగించారు. లాకప్ డెత్ ఘటనపై ఉత్తమ్ దంపతులు మౌనం వీడాలని, లేదంటే రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. మరణానికి కారకులైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డిని ఉత్తమ్ దంపతులే కాపాడుతున్నారని ఆరోపించారు. అక్రమ నిర్బంధం, చిత్రహింసల వల్లే చనిపోయాడని, అందుకు సంబంధించిన బలమైన సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. ఫిబ్రవరి 5న ఛలో సూర్యాపేటకు పిలుపునిస్తూ మాదిగలతోపాటు ఇతర సామాజిక వర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. మండల అధ్యక్షుడు రాకేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో బొర్ర బిక్షపతి మాదిగ, వెల్పుల సూరన్న, కొండపల్లి ఆంజనేయులు, బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.





## చెస్ పోటీలో ఎంపికైన వేదశ్రీ

**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన మండలస్థాయి సిఎం కప్‌లో మండల కేంద్రానికి చెందిన బంగారపు వేదశ్రీ ట్రినిటి పాఠశాల విద్యార్థిని అండర్ 15 చెస్ బాలికల విభాగంలో నియోజకవర్గ స్థాయికి ఎంపికైందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్‌దయాల్, మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని శనివారం ట్రినిటి పాఠశాల కరస్పాండెంట్ జాకబ్‌రాజ్, వనజ, ఉపాధ్యాయులు వేదశ్రీని అభినందించారు.

## దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో 202425 సంవత్సరమునకు గాను దివ్యాంగుల సహాయ ఉపకరణాల మంజూరికై ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు సమర్పణకు చివరి తేది. 30.01.2026 నుండి తేది. 10.02.2026 వరకు గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. మొబైల్ బిజినెస్ బాటరీ ట్రై సైకిల్ (20), హైబ్రీడ్ వీల్‌చైర్లు (3), బాటరీ వీల్‌చైర్స్ (5), ల్యాప్‌టాప్స్ డిగ్రీ స్టూడెంట్స్ (16), లాప్‌టాప్స్ హై ఎండ్ (7), ట్యాబ్ (16) జిల్లాకు మంజూరైనట్లు వివరించారు. పై సహాయ ఉపకరణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిని జిల్లా కమిటి ఆధ్వర్యంలో వారి అర్హతలను పరిశీలించి ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, సూర్యాపేట కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

## స్వపరిపాలన దినోత్సవం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** స్వపరిపాలన దినోత్సవాన్ని పట్టణంలోని బేబిమూన్ పాఠశాలలో విద్యార్థులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిలుముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు గురుతర బాధ్యతలను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా యామిని, జడ్‌పి చైర్మన్‌గా కారుణ్య, ఎమ్మెల్యేగా గౌతం, కలెక్టర్‌గా సల్మాన్, డిఓగా ప్రణయ్, ఎంఈఓగా వశ్విత, ప్రిన్సిపాల్‌గా ఆయేషా, కరస్పాండెంట్‌గా మోహన్ కృష్ణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి ప్రిన్సిపాల్ చిలుముల విజయలక్ష్మి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని బోయిన్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చందు తండా బిటి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ భూక్య రజిత రమేష్ నాయక్ బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఫాస్టర్లు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలనుఏ పరిష్కారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్తానని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జడ్‌ఆర్ యుసిసి మాజీ మెంబర్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా థియేటర్ సమీపంలో ఉన్న ఫాస్టర్ దేవ సహాయం చర్చిలో జరిగిన పిడబ్ల్యూఐ ఫాస్టర్ల సమావేశంలో ముఖ్య అతిధిగా పిడబుల్ ఐ బాధ్యులు శిల్వి ఫాస్టర్‌తో కలిసి నాగన్నగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్చి ఫాస్టర్ల కోసం తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఫాస్టర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకవెళ్లి సమస్యల సత్వర పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. అసోసియేషన్‌కు సంబంధించిన 200 మంది ఫాస్టర్లు పాల్గొన్నారు.

# వేణుగోపాల సీతరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణ శివారులోని పరికల రామస్వామి గుట్టపై వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల సీతరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈనెల 28వ తేదీన ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 5వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఆదివారం రాత్రి 8 గంటల నుండి గుట్ట కింద స్టేజీపైన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శింపబడతాయన్నారు. రాత్రి 12 గంటలకు తెల్లారితే సోమవారం వేద పండితులు వేదమంత్రచరణలతో సీతరాముల కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహిస్తారు. సోమవారం ఉదయం 8 గంటలకు నుండి భజనలు, కోలాటాలు, సాంస్కృతిక, జానపద గేయాలు, గ్రూప్‌డ్యాన్స్, భక్తీగీతాలు, హస్య నాటికలు ప్రదర్శిస్తారు. అలాగే సీతరాముల కళ్యాణం అనంతరం జరగనున్న తిరుణాలకు వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మూడవ తేదీన మంగళవారం ఉదయం 8 గంటల నుండి విష్ణు సహస్రనామ సోత్రం, పారాయణం, సాంస్కృతిక, జానపద, గ్రూప్‌డ్యాన్స్ భక్తీ గీతాలు ప్రదర్శిస్తారు. 4వ తేదీ బుధవారం సంగీత కచేరి, సాయంత్రం స్వామి వారు నగర ప్రవేశం చేస్తారు. ఐదవ తేదీన గురువారం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో రాత్రి ఏడు గంటలకు సంగీత విభావరి సంకీర్తనలు, పవళింపు సేవ మహోత్తరమైన కార్యక్రమాలు నిర్వహిస్తారని దేవాలయ కమిటి సభ్యులు తెలిపారు.

# సీనియర్లను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలి




**ప్రజాపక్షం/కోదాడ:** సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థినులకు మార్గదర్శకంగా ఉండాలని, జూనియర్ విద్యార్థులు సీనియర్లను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ సూచించారు. శనివారం కోదాడలోని కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమ విద్యార్థుల స్వాగత, వీడ్కోలు వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కళాశాలలో డిప్లొమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత వేడుకలు, తృతీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్‌రెడ్డి, స్రవంతి, శివాజీ, లక్ష్మ ణ్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# కేఎన్‌ఎంలో ఎకనామిక్స్‌పై వర్క్ షాప్




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అప్లికేషన్ ఆఫ్ క్వాంటిటీటివ్ టెక్నిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే అంశంపై స్థానిక కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వచ్చే నెల 19, 20, 21 తేదీల్లో జాతీయ స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.బాలభాస్కర్ అన్నారు. శనివారం ఆయన కళాశాలలో వర్క్ షాప్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ వర్క్ షాప్‌కు దేశ వ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ విశ్వ విద్యాలయాల నుంచి అర్థశాస్త్ర నిపుణులు, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ హాజరవుతారని అన్నారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి మాట్లాడుతూ అర్థశాస్త్రాన్ని బోధిస్తున్న అధ్యాపకులకు క్వాంటిటీటివ్ టెక్నిక్స్ పట్ల ట్రైనింగ్ నిర్వహిండం ఈ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా అధ్యాపకుల్లో నూతన ఉత్తేజం కలుగుతుందని, ఈ అంశంపై పరస్పర చర్చల ద్వారా వారికి కొత్త విషయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ వర్క్ షాప్‌కు డైరెక్టర్ పీఎం ఉషా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుమ్మడి నరేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉపకారవేతనాల, ఫీజురియంబర్స్‌మెంట్ నిధులు విడుదల

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** 2025/26 విద్యా సంవత్సరమునకు సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలకు చెందిన ఉపకార వేతనములు, ఫీజురియంబర్స్‌మెంట్ మంజూరి కొరకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి నర్సిములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ అర్హులైన బిసి, ఇబిసి విద్యార్థులు దరఖాస్తు చేసిన ఫారములకు సంబంధించి ధృవీకరణ పత్రాలను ఐసిడిసి సూర్యాపేట కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.



## బిఆర్‌ఎస్ పార్టీకి బిగ్‌షాక్

### కాంగ్రెస్‌లో చేరిన మహిళ మాజీ అధ్యక్షురాలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన విషయం విధితమే. ఎన్నికళ వేళ బిఆర్‌ఎస్‌కు దిమ్మతిరిగే షాక్ తగిలింది. బిఆర్‌ఎస్ హుజూర్‌నగర్ పట్టణ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మారెడ్డి కారు దిగి హస్తం గుటికి చేరారు. శుక్రవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర బారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పద్మారెడ్డికి ఆమెను, అనుచరులకి మూడు రంగుల కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, రాష్ట్ర నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపిలు నర్సింగ్ వెంకటేశ్వర్లు, గూడెపు శ్రీనివాస్, ముఖ్య నాయకులు దొంగరి మంగమ్మ, దాసా నాగేశ్వరరావు, మధిరప్రతాప్‌రెడ్డి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కామిశెట్టి శేఖర్, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న సర్వారం గ్రామస్తులు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని సర్వారం గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు అనువుగా ఉండేందుకు గరిడేపల్లి మాజీ ఎంపిపి భీంపంగు సోమమ్మ పేరు మీదుగ వారి కుమారుడు భీంపంగు శ్రీను తన సొంత ఖర్చులు సుమారు లక్ష రూపాయలతో డైనింగ్ హాలును నిర్మించి గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతను పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు, ఉపాధ్యాయులు గోవిందు, సైదులు, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కోటేశ్వరి లు దాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కందుల పద్మ నాగిరెడ్డి, మాజీ సర్పంచులు సాముల వెంకటరెడ్డి, కర్నాటి నాగిరెడ్డి, మైల సీతయ్య, వార్డు మెంబర్లు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## యాప్ బుకింగ్‌పై రైతులకు అవగాహన లేక ఇబ్బందులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు సరైన అవగాహన లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని రద్దు చేసి రైతులకు నేరుగా యూరియా అందించేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. యాప్ ద్వారా యూరియా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అవగాహన రాహిత్యంతో సకాలంలో యూరియా అందక పంటలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు సరైన గిట్టుబాటు రాక పెట్టిన పెట్టుబడులు సైతం వెళ్లడం లేదన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల వారీగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, బావండ్ల పాండు, జైశ్రీరామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## సమ్మక్క సారక్క జాతర వేడుకలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన సమ్మక్క సారక్క జాతర వేడుకలను విద్యార్థులు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయ వస్త్రాలను ధరించి ఘనంగా నిర్వహించుకున్నారు. ఆరవ తరగతి విద్యార్థులు ఉపన్యాసం, నృత్యం రూపంలో జాతర ప్రాధాన్యతను వివరించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ ఆనంద్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఫర్హీన్ సుల్తానా, ఉపాధ్యాయులు బాలయ్య, సుష్మ, శ్రీలత, శైలజ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో నైపుణ్యం సాధించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** యువత చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని గౌరికుంట తండాలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన టీం లకు ఆయన సర్పంచ్ రమావత్ దీప్‌లాల్‌నాయక్‌తో కలిసి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి గుడితండా టీంకు, రెండవ బహుమతి గౌరికుంట తండా టీంకు, మూడవ బహుమతి దేవరకొండ ఫ్రెండ్స్ లెవెన్ టీంలకు అందజేశారు. ఈకార్యక్రమంలో గౌరికుంట తండా సర్పంచ్ రమావత్ దీప్‌లాల్, చందు సాద్ బావోజి, బిఆర్ఎస్ నాయకులు బిల్యానాయక్ పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామసభ

**ప్రజాపక్షం/గుండాల;** పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గుండాల మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో ఎస్సి కమిటీ హాల్ సమీపంలో గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలు గ్రామస్థాయిలో ప్రతి పౌరుడికి అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ చంఢీరాణి, ఎంపిఓ సలీం, ఆర్ఐ శ్రీనివాస్‌రావు, జిపిఓ సైదులు, పంచాయతీ కార్యదర్శి సోఫియా పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడలు

**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండల కేంద్రంలో సీఎం కప్ మండల స్థాయి పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఎంపిడిఓ మునయ్య,ఎంఈఓ బిట్టు శ్రీనివాస్తో కలిసి క్రీడలను ప్రారంభించారు. ఇక్కడ రాణించి జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై మండలానికి పేరు తీసుకురావాలన్నారు. హెచ్ రూప్ సింగ్,రవీందర్ రావు, పిడి జంగ య్య, వేదావతి, నరసింహ, కరుణాకర్‌పాల్గొన్నారు.



## మరో గ్రంథాలయ ఉద్యమం బస్సుయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ గ్రంథాలయాలను బలోపేతం చేయాలని పుస్తక పఠనంపై విద్యార్థులతో పాటు ప్రజలను చైతన్యవంతం చేయాలని మరో గ్రంథాలయ ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు మరో గ్రంథాలయ ఉద్యమ కమిటి పేర్కొంది. ఈ సందర్భంగా సూర్యాపేటలో మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో మరో గ్రంథాలయం ఉద్యమం బస్సు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్ర హైదరాబాద్ నుండి అమరావతి వరకు కొనసాగుతుందని ఫిబ్రవరి రెండో తారీఖున సూర్యాపేటలోని ఎస్‌వి డిగ్రీ కళాశాలకు చేరుకుంటుందని ఈ బస్సు యాత్రకు సూర్యాపేట పుస్తక ప్రియులు, విద్యావంతులు, రచయితలు, కవులు, జర్నలిస్టులు, ఉపాధ్యాయులు, సాహితీ ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, శీల అవిలేను, పబ్బతి వెంకటేశ్వర్లు, రేపాక లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి సేవలు ఆదర్శప్రాయం




**ప్రజాపక్షం/నకిరేకల్:** విద్యారంగానికి చామల మల్లారెడ్డి అందించిన సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.శనివారం నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసి పదవీ విరమణ పొందిన మల్లారెడ్డి సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధతతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మల్లారెడ్డి,పదవీ విరమణ తర్వాత కూడా సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం మల్లారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బెల్లి యాదయ్య,నాయకులు చౌగోని శ్రీనివాస్,లింగాల వెంకన్న,గాజుల సుకన్య,వీరార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు నకిరేకల్ నియోజకవర్గంలో ఆందోళనలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌పై సిట్ విచారణ చేపట్టడాన్ని నిరసిస్తూ ఆదివారం నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం ఈ విచారణకు తెరలేపిందని శనివారం ఒక ప్రకటనలో ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, దశాబ్ద కాలం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన మహోన్నత నాయకుడి ప్రతిష్ఠను దెబ్బతీయడమే ధ్యేయంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. విచారణ పేరుతో వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ఈనేపథ్యంలో, నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపాలని,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరిగే ఈకార్యక్రమాలను పార్టీ కార్యకర్తలు,నాయకులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అంకితభావంతో పనిచేసినప్పడే ఉద్యోగులకు గుర్తింపు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** అంకిత భావం, నిజాయితీతో పనిచేసినప్పుడే ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు వస్తుందని దేవరకొండ ఆర్డిఓ రమాణారెడ్డి అన్నారు. శనివారం కొండమల్లేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి రిటైర్‌మెంట్ అయిన దేవరపల్లి దయాకర్‌రెడ్డి యొక్క పదవి విరమణ సన్మాన కార్యక్రమం శనివారం మండల కేంద్రంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆర్డిఓ రమణారెడ్డి, తహశీల్దార్ నరేందర్‌లు దయాకర్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఉద్యోగస్తులందరూ ప్రజలకు పారదర్శకంగా సేవలను అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ నరేందర్, డిప్యూటి తహశీల్దార్ ప్రశాంత్, ఆర్ఐలు ఓర్సు శ్రీనివాస్, ఐశ్వర్యరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సర్వేయర్ విజయలక్ష్మి , సత్యనారాయణ, సిబ్బంది నరేందర్, మహేష్, రామకృష్ణ, సంగీత, మల్లయ్య, సైదమ్మ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన పెద్దగట్టు మాజీ చైర్మన్ కోడి సైదులు యాదవ్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కాంగ్రెస్ నాయకులు, శ్రీలింగమంతుల స్వామి దేవస్థానం (పెద్దగట్టు) మాజీ చైర్మన్ కోడి సైదులు యాదవ్ శనివారం ఆ పార్టీకి రాజీనామా చేసి 50 మంది అనుచరులతో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలో గత 26 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందన్నారు. ఆ పార్టీకి చెందిన నాయకులు ప్రజాధనాన్ని దోచుకుంటూ పట్టణంలో ప్రశాంత వాతావరణం లేకుండా చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు, సూర్యాపేట పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ట్రైకార్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి ఇస్లావత్ రామచందర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి వైవి, జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెవ్యూవల్ చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జిల్లాలోని బీసీ సంక్షేమశాఖ వసతిగృహంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 2025/26 సంవత్సరానికి గాను రెన్యూవల్ చేస్తూ పెండింగ్‌లో ఉన్న జీతం ఇప్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం ఆయన మసబ్ ట్యాంక్‌లోని సంక్షేమశాఖ భవన్‌లో బీసీ సంక్షేమశాఖ శాఖ కార్యనిర్వహణ అధికారి అలోక్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. హాస్టళ్లలో పనిచేస్తున ఔట్ సోర్సింగ్ వర్కర్లకు 202526లో రెన్యూవల్ కాలేదని, ఏప్రిల్ నుంచి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మి , సైదమ్మ, లలిత, నాగలక్ష్మి , శైలజ, బుజ్జి, బాబు, రాము, చాంద్ పాషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధికి యువతి యువకులకు ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం జలాల్పురం గ్రామంలోని రామానంద తీర్థ గ్రామీణ శిక్షణ సంస్థలో స్వయం ఉపాధికై యువతి యువకులకు పలు స్వల్పకాలిక కోర్సులలో ఉచిత శిక్షణకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఎన్.కిషోర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణా ప్రభుత్వం అధ్వర్యంలో మేధా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శిక్షణ పొందే యువతీ యువకులకు ఉచిత భోజన వసతి కల్పించబడినట్లు శిక్షణ పూర్తయిన అనంతరం ఉద్యోగం అవకాశాలు చూపించనున్నట్లు తెలిపారు. ఆరు నెలల కోర్సులు ఐటిఐ పాస్‌తో ఎలక్ట్రిషియన్, సోలార్ ఇన్స్టాలేషన్,యస్.యస్.సి అర్హతతో కంప్యూటర్ హార్డ్ వేర్, సి.సి టివీ, సెల్ ఫోన్ రిపేరింగ్, 8వ తరగతి ఉత్తీర్ణతతో మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దాజి, క్విల్ట్ మేకింగ్‌లలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత ఆసక్తిగల విధ్యార్థులు తమ ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్స్, ఆధార్, క్యాస్ట్, ఫొటోలతో ఫిబ్రవరి 9న ఉ. గం 10లకు సంస్థలో హజరు కావాలని కోరారు. మరింత సమాచారం కోసం సంస్థ అఫీషియల్ వెబ్సైట్ లేదా ఫోన్ నంబర్లు: 9133908000, 9133908111, 9133908222, 9948466111 సంప్రదించవచ్చు.

## రైతులు ఫార్మర్ రిజిష్ట్రేషన్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/డిండి;** ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా పథకాలను పొందెందుకు రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయాధికారి రెహానా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల రైతాంగం తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, సబ్సిడిలు, డిబిటి లాభాలు నేరుగా రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. పిఎం కిసాన్, రైతు భరోసా వంటి పథకాలు రావాలంటే ఫార్మర్ రిజిస్ట్రి చేయాలన్నారు. అవసరమయ్యే పత్రాలు ఆధార్‌కార్డు, ఆధార్ లింకిడ్ మొబైల్ నెంబర్‌తో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మీ సేవా కేంద్రాన్ని సంప్రదించాలని ఆమె రైతులకు సూచించారు.

## క్రీడా దుస్తులు పంపిణీ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం కి. శే తుమ్మ మర్రిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు తుమ్మ సురేందర్‌రెడ్డి పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను ప్రధానోపాధ్యాయులు పి. రజిని కుమారి సమక్షంలో అందజేయడం జరిగింది. ఉపాధ్యాయులు సుధాకర్, రమేష్, ప్ర మీల, అంగన్‌వాడీ ఆయా నాంచారమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నర్సింగ్ సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మర్రూరు గ్రామంలో జిపిఎం పర్టిలిటీ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్.కె.సయ్యద్,మండల పశువైద్యాధికారులు రవికుమార్,జె.రాంరెడ్డి,ఎల్ ఎస్ ఏ శ్రీశైలం, గోపాలమిత్ర సూపర్‌వైజర్ శ్రీనివాస్, గోపాలమిత్రలు దుగ్యాల వియసింహ, యల్లంల శంభులింగం,కె.జానయ్య,బి.సైదులు,రవి పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అంబాల గ్రామంలో శనివారం ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు, వార్డు సభ్యులు, సినియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దాడిని ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మహబూబాబాద్‌లో జిపిఓ పై జరిగిన దాడిని ఖండిస్తూ పోచంపల్లి ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బంది శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు జరిగిన సంఘటనను నిరసిస్తూ కార్యాలయం గ్రామ పాలనా అధికారులు కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావుకు మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, గ్రామ పాలన అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండ రాజేంద్ర కుమార్, డబ్బేటి కృష్ణయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖయ్యూం, శ్రీనిధి, జ్యోతి, పారిజాత, మమత, వెంకటేష్, సౌజన్య పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డులో ఉన్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో శనివారం జనవరి మాసంలో జన్మదిన జరుపుకుంటున్న రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కేక్ కట్ చేశారు. హాజరైన రిటైర్డ్ ఉద్యోగులందరికీ రిటైర్డ్ ఉద్యోగి రాంరెడ్డి,జయమ్మ అన్నదానం చేశారు.

సంఘ భవనానికి దాతలు చేయూత

ఈ సందర్భంగా సంఘ భవనానికి దాత రిటైర్డ్ ఉద్యోగి దేవులపల్లి ప్రమీల రూ. 12వేలు విలువ చేసే 25 కుర్చీలు, మరొక రిటైర్డ్ టీచర్ అన్వర్ ఉన్నిసా బేగం రూ. 12 వేల విలువ చేస్తే 25 కుర్చీలు అందజేశారు.వీరితోపాటు రిటైర్డ్ ఉద్యోగస్తులు ఎం.దామోదర్ రెడ్డి,బి.నర్సింహారెడ్డి , కనుకుల భిక్షం రెడ్డి రూ.1000 చొప్పున విరాళాలు అందజేశారు.



## బిజెపి నుంచి బిఆర్ఎస్‌లోకి



ప్రజా పక్షం/హాలియా: బిజెపి సీనియర్ నాయకుడు రిక్కల ఇంద్రసేనారెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.శనివారం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఎర్రవల్లి లోని మాజీ సీఎం కేసీఆర్ నివాసానికి తరలి వెళ్లారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి సహకార సంఘం చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డిలు బిఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటించారు.వీరు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరినట్లు ప్రకటించి బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో శ్రమిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింతలోపేతం చేసేలా అందరూ కలిసి పనిచేసే మున్సిపల్ ఎన్నికల్లో విజయ బావుట ఎగురవేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి,సుందర్ రెడ్డి, ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి,వర్ర వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పురవీధుల్లో ఊరేగిన పార్వతీ పరమేశ్వరులు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** ఈనెల 23వ తారీఖున ప్రారంభమై వారం రోజులపాటు అంగరంగ వైభవంగా చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం గ్రామహమోత్సవ కార్యక్రమంతో ముగిశాయి.ఈసందర్భంగా శివపార్వతులను గట్టు పైనుండి వాహనంపై గట్టు కింద గల చెరువుగట్టు గ్రామం ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో కోలాటాల మధ్య,భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగగా దేవస్థాన ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ నిర్వహించారు.ఈకార్యక్రమంలో దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్,ధర్మకర్తలు,స్థానిక సర్పంచ్ నేతగాని కృష్ణ,ఆలయ ఈవో మోహన బాబు,దేవస్థానం సిబ్బంది నరసింహారెడ్డి,ఇంద్రసేనా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ జి కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నాగార్జున ప్రభుత్వ కళాశాల జంతుశాస్త్ర విభాగంలో ఒప్పంద అధ్యాపకురాలు మహేశ్వరి మద్దెలకు రాజస్థాన్ కు చెందిన జగదీశ్ ప్రసాద్ జబర్మల్ తిబ్రేవాలా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు.శనివారం పట్టణంలోని ఎన్‌జి కళాశాలలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది మహేశ్వరిని ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ పర్యవేక్షణలో ఎస్‌డి ఆన్ అక్వాటిక్ ఇన్ సెక్ట్స్ అండ్ ఇకాజికల్ బెనిఫిట్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణఅధికారి డాక్టర్ ముని స్వామి,విద్యాత్మిక సమన్వయ కర్త బత్తిని నాగరాజు,తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వెల్దండి శ్రీధర్, జంతుశాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ జ్యోత్స్న తదితరులు వున్నారు.

## పులి గాలింపు చర్యలు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని చిన్న లక్ష్మాపూర్ గ్రామ రెవిన్యూ పరిధిలోని బాసంబాయి వద్ద పులి సంచరిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు పులి పాదముద్రలు గుర్తించారని చిన్న లక్ష్మాపూర్, గోపాల్పూర్, నాగయపల్లి, వాసలమర్రి గ్రామాల ప్రజలు రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తతో ఉండి, పులి ఆనవాళ్లు గానీ అడుగులుగానే అవుపిస్తే గ్రామ ప్రజాప్రతినిధులకు గాని ఫారెస్ట్ అధికారులకు గాని సమాచారం వెంటనే అందచేయాలని గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి తెలిపారు. రైతులు పశువుల కాపరులు, గొర్ల కాపరులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అటవీశాఖ అధికారులు పులి భయం నుండి ప్రజలను కాపాడి, పులిని కట్టడి చేసే కార్యక్రమాలు మరింత వేగం చేయాలని కోరారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండలం యెడవల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రూపని సత్తయ్య, ఆవుల మల్లేష్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ విధానాలు,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి,నాయకులు గడ్డం పశుపతి,యుఘందేర్ రెడ్డి పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ పోటీలో వేసిన నామినేషన్లు అన్నీ పర్ఫెక్ట్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని13 వార్డులకు గాను వివిధ పార్టీలు స్వతంత్రంగా పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులు శుక్రవారం వేసిన నామినేషన్లు అన్నీ కూడా పర్ఫెక్ట్‌గా ఉన్నాయని ఏ ఒక్కటి కూడా తిరస్కరించబడలేదని సహాయ ఎన్నికల అధికారి అంజన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 13 వార్డులకు గాను 84 మంది నామినేషన్లు వేసిన విషయం తెలిసిందే. నామినేషన్లను పరిశీలించగా రూల్స్ ప్రకారం అన్ని నామినేషన్లు సరిగ్గానే ఉన్నాయని రెండు సెట్లు జతచేసిన అభ్యర్థులు 25 మంది గాను మొత్తం 59 మంది పోటీలో నిలిచే అభ్యర్థులు వేసిన 59 నామినేషన్లు పరిగణలోకి వస్తాయని పేర్కొన్నారు. పార్టీలవారు బీఫామ్ నిర్ణయించిన తేదీ నాటికి ఉపసంహరించుకున్న అభ్యర్థుల లిస్టు తరువాత బీఫామ్ సమర్పించని అభ్యర్థులను స్వతంత్రులుగా ప్రకటిస్తామని తెలిపారు. నిన్నటి వరకు ఏ ఒక్క అభ్యర్థి కూడా ఉపసంహరించుకోలేదని వివరాలు వెల్లడించారు.

## స్వపరిపాలనలో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం శనివారం ఘణంగా జరిగింది. పాఠశాలలోని పలువురు విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించారు. ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా విద్యార్థులుగా చక్కని అభినయనాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ జాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నమ్ముల ఆనందకుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం ఉన్నీసా బేగం, ఎస్ జ్యోతి, ధనలక్ష్మి, రమాదేవి, మాధవి, జుబేదా, మౌనిక, ఆసియా, స్వప్న, లింగస్వామి, స్వాతి, గణేష్, సంతోష, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## స్థలం విరాళం



**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని మొలకపట్నం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని నిర్మించేందుకు కందిమల్ల వెంకటరెడ్డి (అడ్వకేట్) రెండు గుంటలుగా ఖాళీ స్థలాన్ని ఊరు కోసం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో విరాళం గా ఇచ్చారు. గ్రామ సర్పంచ్ జరిపోతుల మౌనిక తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించుకునేందుకు ఖాళీ స్థలాలు లేకపోవడంతో కందిమల్ల వెంకటరెడ్డిని కోరినట్లు తెలిపారు. వెంటనే విశాల హృదయంతో స్పందించి గ్రామ అభ్యుదయమే తన బాధ్యత అని వారసత్వంగా వస్తున్న రెండు గంటల ఖాళీ స్థలానికి సంబంధించిన కాగితాలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గ్రామ కార్యదర్శి స్వాతి కి అందజేశారు.

## జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం

**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేట పట్టణంలోని జిఆర్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి కళాశాల ప్రిన్సిపల్ జగదీష్ విద్యార్థులను ఉద్దేశించి మంచి ఫలితాలను తీసుకురావాలని, క్రమశిక్షణతో జీవితంలో మంచి ఉన్నతిని సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ, తహసిల్దార్ సి.లాల్ బహదూర్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు, ఉప సర్పంచ్ రమేష్, వార్డు మెంబర్లు, రిటైర్డ్ ప్రిన్సిపల్ బుంగ సంజీవ్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్మి మురళీధర్, వెల్లంకి వాస్తవ్యులు 50వేల విలువగల కుర్చీలను కళాశాలకు బహుకరించారు. కళాశాలలో ఏప్రిల్‌లో రిటైర్ కాబోతున్న కె.పరమేష్‌ను కళాశాల తరఫున ఘనంగా సన్మానించారు.



## ఉచిత పశు వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని సోలిపేట గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సమితి మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించి ఆవులు మరియు గేదెలకు ఉచితంగా గర్భకోశ వ్యాధి చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు, గొర్రెలు మేకలకు లివర్ టానిక్‌లు శనివారం రోజున ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి సేవా సమితి తరపున పశుసంవర్ధక శాఖ ఏ.డి డాక్టర్ పున్నయ్య యాదాద్రి భువనగిరి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా॥జానయ్య, ఏడి డాక్టర్ రమేష్, జలాల్ పూర్ పశువైద్యాధికారి డా॥ అఖిల, జివిఓ రేణుక, గోపాల మిత్రులు సురేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల నివారణకు కృషి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** విద్యుత్ సమస్యలతో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా విద్యుత్ శాఖ నూతన ఏర్పట్లకు శ్రీకారం చుట్టింది. ఇదే తరహాలో శనివారం పట్టణ ప్రధాన రహదారి వెంట గల నూతన స్థంబాలకు తీగలను అమర్చడం,నూతన ట్రాన్స్ ఫార్మార్లను బిగించడం పనులను ఉద్యోగులు శరవేగంగా చేస్తున్నారు. ఈ క్రమంలో పట్టణానికి విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు సమాచారం సోషల్ మీడియా ద్వారా అందిస్తున్నామని, ప్రజలు ప్రజలు సహకరించాలని నార్కట్ పల్లి విద్యుత్ శాఖ ఏఈ కోరారు.

## మారయ్య మృతికి మాజీ ఎమ్మెల్యేల నివాళి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన బొంగరాల మార(94)అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆయన పార్థివ దేహాన్ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య,తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసిఘనంగాని వాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈకార్యక్రమంలో మోత్కూరు,శాలిగౌరారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు చిప్పలపల్లి మహేంద్రనాద్,మామిడి తేజస్వి,తాటికల్ సర్పంచ్ బంటు రవి నాయకులు మామిడి సర్వయ్య,మామిడి రమేష్,చనగాని జానయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/రామన్నపేట :** గ్రామ పాలన అధికారిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు రొయ్యల నరసింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రామన్నపేట తాసిల్దార్ లాల్ బహదూర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబుబాబాద్ జిల్లా గూడూరు మండలం గ్రామ పాలన ఆఫీసర్ షేక్ అబ్బాస్ పై ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారు విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వ భూమిని కాపాడడం కై తహసిల్దార్ ఆదేశాలను సారం, ఫీల్ మీదికి వెళ్లిన గ్రామ పాలన అధికారి సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓల సంఘం నాయకులు కొమ్ము నరసింహ, శ్రీనివాస్, యాదయ్య, బిక్షపతి, లక్ష్మి దేవి, అనిత పాల్గొన్నారు.



## నేడు శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి తిరుకల్యాణం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండల పరిధిలోని గోపలాయిపల్లి శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో పది రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలను ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 6వ తేదీ వరకు జరుగనున్నట్లు ఆయన వెల్లడించారు.10 రోజులపాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థాన అనువంశిక చైర్మన్ కోమటి రెడ్డి మోహన్ రెడ్డి,ఆలయ కార్యనిర్వహణ అధికారి చిట్టేడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.ఆదిశేషు పడగ నీడన స్వయంభుగా వెలిసిన స్వామివారి ప్రధాన ఆలయంతోపాటు కొండపై గల ఇతర ఉప ఆలయాలు, ఆంజనేయస్వామి,శ్రీ రామ లింగేశ్వరస్వామి,ఆలయాలను రంగులతో తీర్చి దిద్ది,విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఈగుట్టను చుసినట్లయితే సేద తీర్చుకుంటున్న ఆవును పోలి ఉండడంతో ఈగుట్టకు శ్రీవారిజాల వేణుగోపాల స్వామి ఆలయంగా పేరుగాంచినట్లు చరిత్ర లు చెపుతున్నవి.

**భక్తులకు మౌలిక సదుపాయల ఏర్పాట్లు పూర్తి చేశాం : ఆలయ చైర్మన్ కె.మోహన్ రెడ్డి**

10 రోజుల పాటు కొనసాగే బ్రహ్మోత్సవాల కోసం ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**భక్తలకు రవాణా ఏర్పాటు చేశాం : వెంకట్ రెడ్డి**

శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లను చేశాము. బ్రహ్మోత్సవాల వచ్చే భక్తులకు తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పనకు ఏర్పాట్లు పూర్తి చేశాం. ఆలయానికి వచ్చే భక్తులకు నార్కట్‌పల్లిచిట్యాల రహదారిలో ఆలయం ఆర్చ్ ఎదుట ఆటోలు ఏర్పాటు చేశాం. ఘాట్ రోడ్డులో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కల్గకుండా, అదేవిధంగా ఎటువంటి అవాంఛనియా సంఘటనలు చోటు చేయనుకోకుండా భారీ పోలీస్ బందోబస్తూ ను నార్కట్ పల్లి సీఐ నాగరాజు,ఎస్ఐ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు ఈఓ వెంకట్ తెలిపారు.

## యువ భారతం దేశ భవిష్యత్తుకు ఆశాకిరణం




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యువ భారతం దేశ భవిష్యత్తుకు ఆశాకిరణం అని డాక్టర్.చావా రాజ్ కుమార్ అన్నారు. Young India young leadership (ONE STOP SOLUTION FOR YOUTH) ఎన్జీవో ఆర్గనైజేషన్ 16వ సమావేశం వాగ్దేవి జూనియర్ కళాశాల భువనగిరిలో జరిగింది. దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ Lead Today change Tomorrow అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ, మీ ఆలోచనలు సకారం చేసే ఇది ఒక చర్చ వేదిక young India young leadership యువభారతం రాబోవు రోజుల్లో దేశ భవిష్యత్తు కు ఆశ కిరణం అనీ మీ శక్తికి మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతాం అని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన భువనగిరి టౌన్ సీఐ రమేష్ మాట్లాడుతూ కొత్తగా ఆలోచించండి, కొత్త తరానికీ మార్గాన్ని ఇవ్వండి పెద్ద లక్ష్యం ఎంచుకొని కృషిచేసి కొత్త నవ తారాన్ని నిర్మించండి అని డ్రగ్స్ వద్దు, మీ ఆరోగ్యం ముద్దు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ మనది యువ భారతదేశం ఈ రోజులలో యువత సరికొత్త ఆలోచనలు మన దేశ అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. కళాశాల ఉపన్యాసములు జీవిస్ రెడ్డి మాట్లాడుతూ యువత నిరంతరం శ్రమిస్తూ నవ తరాన్ని సృష్టించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మహేశ్వర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ అంభోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి, సార్ ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్ సార్, జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## మరో గ్రంధాలయ ఉద్యమం జరపాల్సిన ఆవశ్యకత నేటి సమాజానికి అవసరం




**ప్రజాపక్షం/రామన్నపేట :** రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయులు కస్తూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో రేపటి నుండి 'హైదరాబాద్'లో మొదలు కొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి వరకు నిర్వహిస్తున్న 'మరో గ్రంధాలయ బస్సు యాత్ర' పోస్టర్ ఆవిష్కరణ జరుపుతూ శ్రీ హిందూ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కర్ రావు మాట్లాడుతూ నేటి సమాజంలో సెల్ ఫోన్, ఇంటర్నెట్ వల్ల మానవీయ విలువలు తగ్గి పోతున్నాయని, ఇవాళ పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించే పుస్తక పఠనం తగ్గిపోయిందని అన్నారు. మానవాళిలో ఆలోచన రేకెత్తించేది అక్షరం అయితే, ప్రపంచ గతిని మార్చేది పుస్తకం మాత్రమే అన్నారు. నేడు సమాజానికి మరిన్ని గ్రంధాలయాలను స్థాపించాల్సిన అవసరం ఉందని, రేపటి నుండి ప్రారంభం అయ్యే 'మరో గ్రంధాలయ బస్సు యాత్ర 'ను టీచర్స్, కవులు, రచయితలు, మేధావులు, తల్లిదండ్రులు, జర్నలిస్టులు దిగ్విజయం చేయాల్సిన అవసరం వుందన్నారు. రేపు పద్మశ్రీ కూరెళ్ల విఠలా చార్య గ్రంధాలయం వెళ్ళంకికి వస్తున్న బస్సు యాత్రను అందరూ ఆహ్వానం పలకాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సాహితీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, వేముల సైదులు, లెక్చరర్స్ డి.శ్రీదేవి, ఎం.లింగస్వామి, వెన్నెల, కళ్యాణి, సునీల్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కమిటీని రద్దు చేసి, సమన్యాయంతో కొత్త కమిటి వేయాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని ఇబ్రాహింపురం గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిగుట్టపై ఆలయం కమిటీలో గ్రామస్థుల సమన్వయం లేకుండా ఏకాభిప్రాయంతో వేసిన కమిటీని వెంటనే రద్దుచేసి, గ్రామంలోని అన్నికులాలు, సబ్బండ వర్ణాల సమన్వయంతో కొత్త కమిటీ వేయాలని ఏకపక్ష కమిటీని ఖండిస్తున్నామని గ్రామ మాజీ సర్పంచ్ నాగారం మహేందర్, మాజీ ఉపసర్పంచ్ మన్నెపు తిరుపతి రెడ్డి, గ్రామస్థులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, ముఖ్యంగా కొత్తగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్, పాలక వర్గానికి తెలియకుండా, లక్ష్మి నరసింహస్వామి గుడి ధర్మకర్తలు(పురోహితులు) వంశపారంపర్యంగా నిర్వహిస్తున్న వారికి తెలియకుండా, కేవలం ఎనిమిది మంది ధర్మకర్తలలో ఒక్కరికి మాత్రమే సమాచారం ఇచ్చి, ఇష్టానుసారంగా కమిటీ వేయడం సమంజసం కాదని మండిపడ్డారు. వీరిలో గ్రామ మాజీ సర్పంచ్ఎడ్లనీరజ అమరెందర్ రెడ్డి, గ్రామస్థులు, పండుగ జహంగీర్, బూరుగు మహేందర్ రెడ్డి, మెండు రామ్మోహన్ రెడ్డి, గడ్డమీది బాలక్రిష్ణ, నాగారం కరుణాకర్, పాశం గోవర్ధన్ రెడ్డి, రాపోలు వెంకట్ రెడ్డి, రాపోలు రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## కొలుపుల వివేక్‌ను గెలిపించండి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** టిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి కొలుపుల వివేకానంద సుత్తె కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని సిపిఎం అభ్యర్థి కొలుపుల వివేకానంద విజ్ఞప్తి చేశారు. శనివారం భువనగిరి పట్టణం 6వ వార్డులో పచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉండి నిరంతరం ప్రజల కోసం పని చేసే సిపిఎంను గెలిపించాలని కోరారు. ప్రభుత్వ చట్టాలు, ప్రజల హక్కుల పై అవగాహన ఉండి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు తుమ్మల పాండు, ముల్కల సత్యనారాయణ, గంటేపాక బిక్షపతి, నీల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వైఖరి నశించాలి




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కార్మిక సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్‌కు ముఖ్య అతిథులుగా బిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య మాట్లాడుతూ కార్మిక చట్టాలను మొత్తం క్లోడీకరించి నాలుగు కోర్డులుగా చేయడం వల్ల కార్మికులు జీవనోపాధి దెబ్బతిని సమ్మె హక్కు అనేది కోల్పోయే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ముఖ్యఅతిథిగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చేరువేరు ప్రభాకర్, ఆశ వర్కర్ల రాష్ట్ర అధ్యక్షులు రావుల సంతోష్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓరుగంటి స్వామి, నారాయణపురం, అధ్యక్షులు సిర్పంగి స్వామి, పోచంపల్లి అధ్యక్షులు కే.నరేష్, చౌటుప్పల్ కన్వీనర్ ఆటో యూనియన్ నాయకులు శివకుమార్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకరణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/యాదాద్రి :** 2025/26 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా జిల్లాలోని దివ్యాంగుల ఉపకరణాలకు జిల్లాలోని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కె.నరసింహారావు జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, యాదాద్రి భువనగిరి సూచించారు. మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిళ్లు, హైబ్రిడ్ వీల్చైర్ అటాచ్మెంట్లు, ల్యాప్టాప్లు (డిగ్రీ, ఉన్నత విద్య), ల్యాప్టాప్లు (సాంకేతిక విద్యార్థులకు), ట్యాబ్లు 30/01/2026 నుండి చివరి తేదీ 10/02/2026 వరకు పొడగించడమైనది. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పరిధిలోని అర్హులు ఓబీ ఎంఎంఎస్ పోర్టల్ (టిజిఓబిఎంఎంఎస్) ద్వారా దరఖా స్తులు చేసుకోవాలని సూచించారు.



## ఇందిరమ్మ చీరెలు పంపిణీ

**ప్రజాపక్షం/పాలకవీడు:** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం పాటుపడుతుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్వి సుబ్బారావు అన్నారు. శనివారం మండలంలోని జాన్‌పహాడ్‌లో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఇందిరమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాన్‌పహాడ్ సర్పంచ్ కవిత కిరణ్, ఉప సర్పంచ్ సైదాబీ సైదులు, వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటి డైరెక్టర్ బాలసైద, మహిళ కాంగ్రెస్ నాయకురాలు జ్యోతి పాల్గొన్నారు.

## నామినేషన్ల స్క్రూటిని పూర్తి

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్క్రూటినీ పూర్తి అయినట్లు సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటి పరిధిలో 35 వార్డులకు గానూ 256 మంది అభ్యర్థులు దాఖలు చేసిన 333 నామినేషన్ పత్రాలలో ఏ ఒక్క నామినేషన్ కూడా తిరస్కరించబడలేదని తెలిపారు. 333 నామినేషన్లు ఆమోదం పొందినట్లు తెలిపారు. గడువులోగా ఉపసంహరణల అనంతరం తుది జాబితా వెల్లడవుతుందని పేర్కొన్నారు.

## క్రీడలలో రాణించాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండల మర్యాల గ్రామంలో సీఎం కప్ 2వ ఎడిషన్ మండల స్థాయి క్రీడా పోటీలు శనివారం మండల విద్యా శాఖ అధికారిని రోజారాణి ప్రారంభించారు. బొమ్మల రామారం, తిమ్మాపురం, మేడిపల్లి, మర్యాల క్లస్టర్ల వారీగా క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ అతిథులు గౌరవ వందనం స్వీకరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగి గణేష్, ప్రధానోపాధ్యాయులు నిర్మలజ్యోతి మండల పాఠశాల క్రీడల కార్యదర్శి నర్సింహా మండల పరిధిలోని 4 క్లస్టర్ల ఇంచార్జిలు ఉపేంద్ర, రాజశేఖర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గరుడ సేవా

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండలంలోని గోపలాయపల్లి శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గరుడ సేవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు, దేవాదాయ, ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ కే భాస్కర్, ఈ ఓ వెంకట్ రెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లింగయ్య మృతి బాధాకరం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన శిరసనవాడ పెద్ద లింగయ్య అకాల మరణం చెందడంతో ఆయన పార్థివ దేహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య,ఉపసర్పంచ్ నల్ల బోతు సత్తయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుత్తా నర్సిరెడ్డి, సోమనబోయిన యాదయ్య పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడు సత్యనారాయణ



**ప్రజాపక్షం/డిండి;** గుండ్లపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సోషల్ స్టడీస్ కాంప్లెక్స్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జులై 2026లో పదవీ విరమణ చేయనున్న సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణకు తోటి ఉపాధ్యాయులు ముందస్తూ పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. సినియర్ ఉపాధ్యాయులకు గౌరవం.... సత్యనారాయణ తో పాటు సమావేశంలో పాల్గొన్న ఇతర సినియర్ సోషల్ స్టడిస్ ఉపాధ్యాయులను కూడా ఈ సందర్భంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యా వృత్తిలో అనుభవం కలిగిన వారిని గౌరవించుకోవడం ద్వారా యువ ఉపాధ్యాయులకు స్ఫూర్తి లభిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో సినియర్ ఉపాధ్యాయులు మాజీ ఎంఈఓ సామ్యానాయక్, దామోదర్‌రెడ్డి, మాజీ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మల్లేశ్వర్‌నాయక్, లాలునాయక్, నర్సయ్య, అనిత, జిలేఖా బేగం, శాంతి, కాంప్లెక్స్ ఆర్పిలు నాగేశ్వర్‌రావు, పుష్పలత పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి వెల కట్టలేనిది

**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కంటే చాలా గొప్పదని సాందీప్ పాఠశాల కరస్పాండెంట్ గానూతుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలో డి వి కే రోడ్ లో గల ప్రముఖ పాఠశాలగా పేరుగాంచిన సాందీప్ హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఒకరోజు ఎంతో ఉత్సాహంగా అన్ని సబ్జెక్టులు బోధించారు.కలెక్టర్‌గా కే.వరుణ్,జాయింట్ కలెక్టర్‌గా ఆఫ్రిన్,డిఇఓగా అబ్జర్,ఎంఈఓగా తరుణప్రియ,పరిశీలనాధికారిగా అఫ్రోజ్, పాఠశాల చైర్మెన్‌గా ఎం లోకేష్,హెడ్మాస్టర్‌గా హర్షిత,హై స్కూల్ ప్రిన్సిపల్ గా ఆర్ దీక్షిత ప్రైమరీ ప్రిన్సిపల్ గా సిహెచ్ శ్రీజలు ఒకరోజు అధికారులుగా ఉండి తమ విధులు చక్కగా నిర్వహించారు.అనంతరం కరస్పాండెంట్‌గా నూతుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కంటే చాలా గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఇటువంటి ఉన్నత పదవులలో స్థిరపడాలని ఆకాంక్షించారు.



## వైభవంగా సూరమాంబ శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు



**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో సూరమాంబ శ్రీకంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి.ఏటా నిర్వహించే ఈఆనవాయితీలో భాగంగా గౌడ కులస్తులందరూ కలిసి స్వామి వారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.మహిళలు కొత్త బట్టలు ధరించి, పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను తలపై ఎత్తుకుని,డప్పు చప్పుల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.భక్తులు స్వామివారికి బోనాలను నైవేద్యంగా సమర్పించి,తమ కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు.డప్పు చప్పుళ్లకు అనుగుణంగా శివసత్తుల పూనకాలు,పోతురాజుల విన్యాసాలు భక్తులను విశేషంగాఆకట్టుకున్నా యి. సర్పంచ్ లపంగి నర్సింహా, గౌడ సంఘం సభ్యులు, కుల పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం చివరి రోజు పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లోని వెంకటేశ్వర కాలనీలో గల శ్రీదేవి భూదేవి సహిత శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం ఆలయంలో ఘనంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య మంగళవాయిద్యాలు మ్రోగుతుండగా,భక్తుల హర్షధ్వానాల మధ్య అర్చక స్వాములు కళ్యాణ తంతును వైభవంగా నడిపించారు.ఈసందర్భంగా ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రలు, ఆభరణాలతో దివ్య మనోహరంగా అలంకరించి కళ్యాణ వేదిక పై అధిష్టింప చేశారు.తదుపరి అర్చకస్వాములు గణపతి పూజ,పుణ్యాహవాచనం చేసి కళ్యాణ తంతును నడిపించారు. రక్షాబంధనం,పాద ప్రక్షాళన ,జీలకర్రబెల్లం పరువాలను గోవింద నామ స్మరణ మధ్య శాస్త్రక్తంగా నిర్వహించారు.కళ్యాణాన్ని ఆలయ అర్చకులు పవన్ శర్మ, శ్రీ సుబ్రమణ్య శా),శ్రీ సాయి శర్మ, దివాకర్ శర్మ లు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు వేనేపల్లి లక్ష్మణ్ రావు,కాశవఝ్జుల నరసింహ మూర్తి,రావిరాల వెంకటేశ్వర్లు,పారేపల్లి పురుషోత్తం,గౌరు గోపాలకృష్ణ మూర్తి,మేడం ప్రభాకర్ , నూకల జయపాల్ రెడ్డి,చల్లా లింగారెడ్డి, శ్యాంసుందర్ ,గిరిజా కుమారి, జానకి,విజయమ్మ, జ్యోతి,పుష్ప,రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మున్సిపల్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న దృష్ట్యా ఈనెల 13 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.అందువలన ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించేందుకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/రామన్నపేట :** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాద్యాయులుగా, అధికారులుగా వివిధ పాత్రలు పోషించి అందరిని ఆకట్టుకున్నారు. ఉపాద్యాయులు పాత్రలో తరగతి గదులలో తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి, తమ ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్‌గా రింషా సదాఫ్, డిప్యూటీ కలెక్టర్‌గా కె.గీతాంజలి, డిఈవోగా ఉమేమా బుస్రా, డిప్యూటీ డిఈవో గా అంతుల్ హాది, ఎండిఓగా బి.ప్రతీక్ చారి, ఎమ్మరోగా ఎన్.జస్వంత్, కరెస్పాండెంట్‌గా ఎం.రిషిత, ప్రిన్సిపాల్‌గా బి.చైత్ర తమ పాత్రలను పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జెవిఎన్ఎస్ మణి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు రషీద్, మురళి, శ్రీనివాస్, మల్లేష్, అలీం, సత్తయ్య, ఉమారాణి, మహాలక్ష్మి , పూనం దాస్, వినోద పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడల ఎంపిక పూర్తి



**ప్రజాపక్షం/పాలకవీడు:** సిఎం కప్ 2025/26 సంవత్సరానికి మండల స్థాయి ఎంపికలో శనివారం మండల కేంద్రమైన పాలకవీడులో పూర్తి చేశారు. గ్రామస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు మండలస్థాయిలో పోటీలు నిర్వహించి ఎంపికైన క్రీడాకారులను హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయికి పంపించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ క్రీడలలో నియోజకవర్గ స్థాయికి అర్హత సాధించిన క్రీడాకారుల జాబితాను తయారుచేసి జిల్లా స్పోర్ట్స్, యూత్ అధికారికి పంపించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి లక్ష్మి , మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు సుభాషిని, నాగయ్య, శ్రీనివాసరెడ్డి, స్వప్న, సైదులు, నరేష్, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ని గెలిపిస్తేనే అభివృద్ధి



**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని 32వ డివిజన్ కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 32 వ డివిజన్ లో ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల అనిల్ రెడ్డి,మహమ్మద్ రఫీ,నాగబాబు,బోనగిరి శివప్రసాద్ ,దూసరి సుదర్శన్,అయితగోని శ్రీనివాస్ గౌడ్,జెపి గౌడ్ సుజిత్,వంగాల సుమతి,సుశీల,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** గుడిమల్కాపురం సబ్‌స్టేషన్‌లో చింతలపాలెం టౌన్ ఫీడర్‌పై అత్యవసర మరమ్మత్తులు ఉన్నందున ఆదివారం (నేడు) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చింతలపాలెం టౌన్‌కి విద్యుత్ సరఫరాలో అంతరా యం ఉంటుందని విద్యుత్ ఏఈ సైదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



## ఛలో ఢిల్లీ ధర్నా విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రభుత్వ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ తేదీన నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్‌లు కోరారు. పిఆర్‌టియు సూర్యాపేట జిల్లా కార్యాలయం ముందు శనివారం గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు వేలాదిగా తరలివచ్చి ఇట్టి సాముహిక ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లికొండ కోటయ్య, కందుకూరి శివశంకర్, దండుగుల యల్లయ్య, మేకల రాజశేఖర్ పాల్గొన్నారు.

## మీలా సత్యనారాయణ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రముఖ వ్యాపారవేత్త, దివంగత మున్సిపల్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మీలా సత్యనారాయణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ నగర్‌లోని మామిడి తోటలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనకు సంబంధించిన అన్ని కార్యాలయాలలో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పివిసి కంపెనీ అధినేత మీలా మహదేవ్, కక్కిరేణి చంద్రశేఖర్, శర్మ, మోహన్, కుటుంబ సభ్యులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి గుండెపోటుతో మృతి

**ప్రజాపక్షం/డిండి;** గుర్తు తెలియని వ్యక్తి మండల కేంద్రంలోని సాయిబాబా గుడి పక్కన రోడ్డుపై కూర్చొని శనివారం 4 గంటల సమయంలో గుండె నొప్పి వస్తుందని చెప్పడంతో అతన్ని స్థానికులు పక్కనే ఉన్న బాలు ఆర్‌ఎంపి వైద్యుని వద్దకు తీసుకు వెళ్లగా డాక్టర్ చెక్ చేస్తుండగా ఒకే సారి గుండె నొప్పితో కింద పడి చనిపోయినట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. అతని వివరాలు తెలుసుకోగా అతను రెండు నెలలుగా రోడ్డు పక్కనే ఉంటూ వ్యాపారస్థులు పెట్టింది తిని ఉంటున్నాడని సమాచారం. అతని ఎడమ చేయిపై శ్రీరామ్ అని హిందిలో రాసి ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వివరాలు తెలిస్తే డిండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** బంగారం ధరలు విపరీతంగా పెరగటంతో ఒంటరిగా ఉన్న మహిళలను, రోడ్ల వెంబడి పోతున్న మహిళలను ఆసరా చేసుకొని కొత్తరకంగా దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నందున, మహిళల ముందు ఒక వస్తువును క్రింద పడవుంచి ఆవస్తువు పై ఆకర్షితులవుతే చాటుమాటున వచ్చి మహిళల మెడలో ఉన్న గొలుసులను దోచుకునే ప్రమాదం ఉన్నందున నాంపల్లి సర్కిల్ పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## బ్లూమ్స్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/చింతపల్లి :** విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బ్లూమ్స్ పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ మన్‌సున్‌ఖాన్ అన్నారు. మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్‌లో బ్లూమ్స్ పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు పలు వేషధారణలో నిర్వహించిన పాత్రలు ఎంతగానో అలరించాయి. విద్యార్థులు అనుభవించిన అనుబూతులను సహచర విద్యార్థులతో పంచుకొని మురిసిపోయారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆ పాఠశాల కరస్పాండెంట్ మన్‌సున్‌ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం కృషి చేయాలి అన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, శేఖర్, శ్రేయ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సర్వంచ్‌లకు ప్రత్యేక సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/నాంపల్లి :**గ్రామలలో పారిశుద్ధం అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలని ఎంపీడీవో రామకృష్ణ శర్మ అన్నారు.మండలంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో శనివారం సమస్త మండల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులతో అధ్యక్షతన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని లక్ష్మణాపురంలో 12 గొర్రెలు మృతి చెందిన ఘటనపై ఆయన స్పందిస్తూ... కుక్కలను మందు పెట్టి చంపకూడదని, సర్పంచ్లు అట్టి సమస్యపై తగు చర్యలు తీసుకొని ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు, వ్యవసాయ అధికారి



బండారు శివ, విద్యుత్ అధికారి సుదర్శన్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారి హరీష్,ఆర్డబ్ల్యూఎస్ అధికారి రామచంద్రయ్య, ఆర్ అండ్ బి అధికారి వికాస్, నీటిపారుదల అధికారి రూప, ఏపీవో గుంటుక వెంకటేశం, ఏపిఎం శోభారాణి, ఎంపీఓ ఇన్చార్జి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మిర్యాలగూడ తహసీల్దార్ శ్రీనివాసులును సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో శనివారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడ డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రకారం పౌర సేవలు పారదర్శకంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో డీటీ ప్రవీణ్‌కుమార్, ఆర్‌ఐలు రామకృష్ణ, కృష్ణయ్య, ఎస్



హెచ్‌వీఎస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ కలీం, పట్టణ అధ్యక్షుడు షేక్ సల్మాన్, మండల కార్యదర్శి పిన్నం యాదగిరి, ఆలగడప గ్రామ అధ్యక్షుడు షేక్ ఆరీఫ్ పాషా తదితరులు ఉన్నారు.

## మొరిశెట్టి నివేదిత లక్షాదిపై జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా 44, 46 వార్డుల నుంచి నామినేషన్లు దాఖలు చేసిన మొరిశెట్టి నివేదిత లక్షాది ఎన్నికల కమీషన్ నిబంధనలకు విరుద్ధంగా రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నదని ఆరోపిస్తూ 46వ వార్డు నుండి బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆంగోతు బావ్‌సింగ్ శనివారం ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు వివరించారు. మొరిశెట్టి నివేదిత లక్షాది స్వగ్రామం సూర్యాపేట మండలంలోని యల్కారం కాగా సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్‌లో నివాసం ఉంటున్నారని చెప్పారు. యల్కారం గ్రామంలో ఇంటి నంబర్ 166, వార్డు నంబర్ 2, ఓటర్ లిస్టు క్రమ సంఖ్య 402, ఓటర్ ఐడి నంబర్ ఎల్‌ఎంటి2755007 ద్వారా ఓటు హక్కు కలిగి ఉండి 2025 నవంబర్ 11వ తేదీన జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకుందని తెలిపారు. ఇదిలా ఉంటే సూర్యాపేట పట్టణం, 45వ వార్డులో ఇంటి నంబర్ 16 141/7/1/1లో, ఓటర్ లిస్టు క్రమ సంఖ్య 1228, ఓటర్ ఐడి నంబర్ యుటిక్యూ1063619గా నమోదై ఉందని చెప్పారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ ఏదో ఒక ప్రాంతంలోనే ఓటు హక్కు కలిగి ఉండాలని నిబంధన ఉందని వివరించారు. రెండు చోట్ల ఉంటే వెంటనే వెంటనే రద్దు



చేసుకోవాలని ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. కానీ ఈమెకు రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం ఆక్షేపనియమని, మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీచేయడం చట్టవిరుద్ధమని తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు తీసుకోకుంటే చట్టరిత్యా ముందుకు వెళ్తానని చెప్పారు. ఈ ఆరోపణపై కొంతమంది రాజకీయ నాయకులు స్పందిస్తూ అలాంటిది ఏమి లేదని కొట్టిపారేస్తున్నారు. ఎన్నికల కమీషన్ నిబంధన ఏమి చెబుతుందో దాని ప్రకారం అధికారులు విచారణ చేపట్టి ఈ విషయమై ఎటు తెలుస్తారో వేచిచూడాల్సిందే.

## నేడు మందడి నర్సింహా రెడ్డి 3వ వర్ధంతి

**ప్రజాపక్షం/చండూరు:** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,అమరజీవి మందడి నర్సింహా రెడ్డి 3వ వర్ధంతి చండూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ తెలిపారు.వర్ధంతి కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్యతోపాటు పార్టీ నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తమకు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికై నిరంతరం పాటుపడుతూ అభివృద్ధి చేస్తానని నందికొండ శ్రీనివాస్ అన్నారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్ బిఆర్ఎస్ బలపరిచిన నందికొండ శ్రీనివాస్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలోపోలేపల్లి శంకర్,అనంత నాగరాజు,రాజేశ్వరి,అయితరాజు మంగమ్మ, నందికొండ సైదులు,బొడ్డు శ్రీనివాసు, జ్యోతి, శోభ,కళ్యాణి,రాణి ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



**ప్రజాపక్షం/త్రిపురారం:** వ్యవసాయంలో రైతులు రసాయనిక ఎరువులవాడకం తగ్గించి ప్రకృతి సేంద్రియ పద్ధతులు పాటించి పంటలు సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు.శనివారం మండలంలోని కెవికె కంప సాగర్ లో ప్రకృతి వ్యవసాయంపై క్రి షి స కీళ్లకు సేంద్రియ పద్ధతుల వ్యవసాయంలో పంటల సాగుపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా జెడిఏ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కెవికె కంప సాగర్ శాస్త్రవేత్తలు ప్రకృతి వ్యవసాయంలో ఉపకరణాల తయారీ నేల సంరక్షణ విత్తన సంరక్షణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్,ఏవో పార్వతి,రాములమ్మ,సంగీత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యు పిల్లల విడుదల



**ప్రజాపక్షం/డిండి;** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార్మికులకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో మత్స్యకారులకు సబ్సిడిపై అందిస్తున్న రొయ్యు పిల్లలను డిండి ప్రాజెక్టులో శనివారం మత్స్యశాఖ జిల్లా అధికారి ఏడి రాజారాం స్థానిక డిండి సర్పంచ్ నల్లగంతుల రవితో కలిసి విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఎఫ్‌డిఓ మారయ్య, ఉప సర్పంచ్ కౌసర్ రషీద్, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, మత్స్యశాఖ సొసైటి సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ బిజెపి బూతు సభ్యుల ఎన్నిక

**ప్రజాపక్షం /రామన్నపేట :** రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి మునిపంపుల గ్రామానికి సంబంధించినటువంటి 3 బూతులు 46వ బూతు మామిళ్ళ నరేందర్ 47వ బూతు సద్దల వెంకన్న 48 రావుల నరేష్‌లకి గాను బూతు అధ్యక్షులని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు డోగీపర్తి సుభాష్, కట్ట యాదయ్య, మన్నెం పద్మా రెడ్డి, జిల్లా యువ మోర్చా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, నీల రాజేష్, ఏలూరి శ్యామ్, మేకల మల్లారెడ్డి, సురువు జాంగిర్, శ్యాంసుందర్, సుధీర్ పాల్గొన్నారు.